క్లుప్తంగా

మొక్కల పెంపకం తప్పనిసరి



దేవాంగపురిలో మొక్కలు నాటి నీరు పోస్తున్న చిత్రం

చీరాల టౌన్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఏడాదికి ఒక మొక్కను నాటి సంరక్షించాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ రామకృష్ణ సూచించారు. గురువారం దేవాంగపురి, రామకృష్ణాపురం గ్రామాల్లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు, సచివాలయాల ఉద్యోగులతో కలిసి గ్రామంలో ర్యాలీ చేసి ప్రతిజ్ఞ చేయించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ నక్కల నాగరాజు, పంచాయతీల కార్యదర్శులు శ్రీను, బుచ్చిబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'చంద్రమౌళీయం' పుస్తకావిష్కరణ రేపు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు

అద్దంకి: ప్రముఖ రచయిత చారిత్రక పరిశోధకుడు జ్యోతి చంద్రమౌళి రచించించిన చంద్రమౌళీయం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమ పోస్టర్‌ను గురువారం నాగేశ్వరరావు దుకాణంలో ఆవిష్కరించారు. చంద్రమౌళి మాట్లాడుతూ ఈ పుస్తకావిస్కరణ కార్యక్రమం ఈ నెల 27వ తేదీన ఒంగోలు రోడ్డులోని యస్‌వీ కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 9.30 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. యు. దేవపాలన, చెన్నుపాటి రామాంజనేయులు, నాగేశ్వరరావు, ధర్మవరపు శ్రావణ్‌కుమార్, అద్దంకి లెవీ ప్రసాద్ తదిదరులు పాల్గొన్నారు.

వైభవంగా నరసింహ స్వామి కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న దంపతులు

అద్దంకి: మండలంలోని శింగరకొండపైనున్న శ్రీ లక్ష్మీ నరసింహ సావ్మి దేవస్థానంలో గురువారం స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమాన్ని స్వామివారి జన్మనక్షత్రం స్వాతీ సందర్బంగా నిర్వహించారు. దానిలో భాగంగా స్వామవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉత్సవ విగ్రహ మూర్తులకు కల్యాణ కార్యక్రమానిన ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం దంపతులకు భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు.

వ్యాధులు దూరం కావాలి

చీరాల టౌన్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యత, వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు గ్రామస్తులకు సూచించారు. గురువారం రామకృష్ణాపురం గ్రామ పంచాయతీలో స్వచ్ఛాంధ్ర, ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని వార్డుల్లో పేరుకుని ఉన్న చెత్తకుప్పలను, చిల్లచెట్లను తొలగించారు. సెక్రటరీ మాట్లాడుతూ గ్రామంలోని నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి పంపిణీ చేసిన డస్ట్ బిన్లను వినియోగించుకుకోవాలన్నారు.

దసరా కానుకగా డీఏ ప్రకటించాలి



బొజ్జా సురేష్

పర్చూరు (చినగంజాం): రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, పెండింగ్ డీఏలను, పీఆర్సీలను ప్రకటించాలని వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు బొజ్జా సురేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడచిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, డీఏలు, పీఆర్సీ ప్రకటించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల మొండిగా ఉండటం సరైన వైఖరి కాదని అన్నారు. ప్రభుత్వ ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల సానుకూలంగా స్పందించి ఆర్థిక ప్రయోజనాలు వెంటనే అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే పీఆర్సీ కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలని కోరారు.

పండిట్ దీన దయాళ్ సేవలు మరువలేము

చీరాల అర్బన్: భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ 109వ జయంతిని గురువారం స్థానిక బీజేపీ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పూనూరులో కాత్యాయిని దేవి అలంకరణలో నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారు



వేటపాలెం అన్నపూర్ణదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి దేవి



కారంచేడులో కాత్యాయినీదేవిగా..



నక్కబొక్కలపాడులో పూజలు అందుకుంటున్న పోలేరమ్మతల్లి



పర్చూరు: కాత్యాయినిదేవి అవతారంలో అమ్మవారు

కాత్యాయిని నమోస్తుతే!



అద్దంకి కన్యకా పరమేశ్వరీ దేవస్థానంలో కాత్యాయినిగా..



మీనాక్షి దేవి అలంకరణలో దత్తపాదుకా క్షేత్రం అమ్మవారు



వేటపాలెంలో బతుకమ్మకు ప్రత్యేక పూజలు

యద్దనపూడి: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు అమ్మవారు కాత్యాయిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఒక చేతిలో ఖడ్గాన్ని, మరో చేతిలో పద్మాన్ని ధరించి సింహవాహనంపై ఆశీనురాలై భక్తులకు జ్ఞానాన్ని, ఆపదలను దూరం చేసే స్వరూపం కాత్యాయినిదేవిగా భక్తులు కొలుస్తారు. ఆజ్ఞాచక్రానికి అధిష్ఠాన దేవతైన కాత్యాయిని అమ్మవారిని పూజిస్తే వివాహ సమస్యలు, మాంగల్య దోషాలు తొలుగుతాయని భక్తుల విశ్వాసం. మండలంలోని పూనూరులో త్రిపురసుందరి దేవి, నిదానం పాటి శ్రీలక్ష్మి అమ్మవారు. గన్నవరం కాశీ అన్నపూర్ణాదేవి, జాగర్లమూడి ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయాల్లో అమ్మవార్లుకు కాత్యాయిని అలంకరణలో అర్చకులు విశేషపూజలు, కుంకుమార్చనలు, శ్రీచక్ర పూజలు నిర్వహించారు.

పర్చూరు(చినగంజాం): దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నూతలపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో అమ్మవారిని శ్రీ కాత్యాయినీ దేవి అవతారంలో అలంకరించారు. పూజా కార్యక్రమాల్లో ఇమడాబత్తిన శ్రీనివాసరావు, శివకుమారి దంపతులు, లడ్డూ ప్రసాదం సమర్పించిన వణకూరి రామకోటిరెడ్డి, ఈశ్వరమ్మ దంపతులు, వల్లభరెడ్డి శ్రీనివాసరెడ్డి, పద్మావతి, అనిశెట్టి హనుమంతరావు, రమాదేవి దంపతులు పాల్గొన్నారు. ఏ. అనంతలక్ష్మి ఆధ్వర్యంలో బొల్లాపల్లి లక్ష్మీనరసింహ స్వామి భక్త భజన సమాజం సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వేటపాలెం: మండల పరిధిలో వివిధ దేవస్థానాల్లో దసరా నవరాత్రోత్సవాలు నాలుగో రోజు గురువారం వైభవంగా జరిగాయి. స్థానిక కన్యకాపర మేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారిని అన్నపూర్ణదేవిగా అలంకరించారు. స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో గల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని అశ్వవానం ఊరేగింపు నిర్వహించారు. రాత్రి అమరప్రేమ సాంఘిక నాటక ప్రదర్శన ఆహుతులను ఆలరింపజేశాయి. ఆణుమల్లిపేటలో బతుకమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బల్లికురవ: దసరా శరన్నవరాత్రులు మండలంలో వాడవాడలా వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం ఆలయాల్లో అమ్మవార్లను కాత్యాయని దేవిగా ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. గ్రామ దేవతలైన పోలేరమ్మ, గంగమ్మ ఆలయాల్లో కూడా ప్రతి రోజూ అలంకరణలు చేపడుతున్నారు. నక్కబొక్కలపాడు, బల్లికురవ, కొప్పరపాడు, కొణిదెన, చిన అంబడిపూడి, కొండాయపాలెం, చెన్నుపల్లి గ్రామాల్లో అలంకరణలతో పాటు రాత్రిళ్లు భజనలు చేపడుతున్నారు.

కాత్యాయిని దేవీగా అమ్మవారు

కారంచేడు: దేవీ సరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగుతున్నాయి. దసరా నవరాత్రులు పురస్కరించుకొని గురువారం ఐదో రోజున వేకువజాము నుంచి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కారంచేడు రెండు చెరువుల మధ్య కొలువైన వైష్ణవీ దుర్గామాత ఆలయంలో అమ్మవారిని కాత్యాయినీదేవి అమ్మవారిగా అలంకరించారు. గ్రామంలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం, వేణుగోపాలస్వామి గుడి, పెదబజారు శివాలయం, హరేరామ విశిష్ట ఆశ్రమం, వెంకటేశ్వరస్వామి వారి గుడి, సాయి మందిరం, కట్టమల్లేశ్వరస్వామివారి గుడి, స్వర్ణ వెంకటేశ్వరస్వామివారి ఆలయం, గంగమ్మగుడి, శివాలయం, వల్లభరాయస్వామివారి ఆలయం, తిమిడెదపాడు భ్రమరాంభ సమేత మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో సరస్వతిదేవిగా అలంకరించారు. ప్రత్యేకంగా పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

అద్దంకి రూరల్: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా అద్దంకి పట్టణంలోని శ్రీ చక్రసహిత వాసవి కన్యాకా పరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో గురువారం అమ్మవారిని కాత్యాయిని దేవిగా ఆలంకరించారు. అదేవిధంగా స్థానిక ధన్వంతరీ దత్తపాదుకా క్షేత్రంలో అమ్మవారిని మీనాక్షీ దేవిగా అలంకరించారు. ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొన్నారు.

ఆరోగ్య పథకాలు సద్వినియోగం చేసుకోండి



కొత్తపాలెంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైద్యులు

చినగంజాం: ఆరోగ్య పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తపాలెం సర్పంచ్ ఆసోది బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపాలెం పంచాయతీ కార్యాలయంలో గురువారం స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పి. సాయిశ్రీచరణ్, డాక్టర్ వై. భవాని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు తమ ఆరోగ్యంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసుకోవాలని సూచించారు. సీహెచ్ఓ పి. ఝాన్సీరాణి, హెల్త్ సూపర్‌వైజర్ చిరంజీవి, 104 డీఈఓ పొదిలి రాఘవ, హెల్త్ అసిస్టెంట్ నర్రా మురళి, ఏఎన్ఎంలు సీహెచ్ సువర్ణలత, సుమలత, కోటేశ్వరి, ఎంఎల్‌హెచ్‌పీల పి. షకీనా, రమాదేవి, వసుధ, ప్రశాంతి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీఓ రాజేష్, సిబ్బంది



పిచ్చి మొక్కలు తొలగిస్తున్న సిబ్బంది

వేటపాలెం: గ్రామాల్లో ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీఈఓ రాజేష్ పేర్కొన్నారు. దేశాయిపేట పంచాయతీ పరిధిలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం వద్ద పిచ్చి మొక్కలు తొలగించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా వర్షం నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమలు నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. విద్యుత్ సిబ్బంది ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ పోల్స్ వద్ద పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. తహసీల్దార్ గీతా రాణి, ప్రసాద్, సెక్రటరీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు



చినగంజాం: ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న ఏపీఎం సుబ్బారావు



మేదరమెట్ల: డ్రోన్ ద్వారా పురుగు మందు వినియోగంచడంపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

చినగంజాం: ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీ వెలుగు ఏపీఎం పెద సుబ్బారావు అన్నారు. మండల పరిధిలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం (బయో రిసోర్స్ సెంటర్) ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మండల ఏపీఎం పెద సుబ్బారావు, డీపీఏయూ మోహన్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడానికి అవసరమైన అన్ని అమృతాలు, కషాయాలు, గ్రోత్ ప్రమోటర్ బ్లూ, పసుపు జిగురు అట్టలు లింగాకర్షక బుట్టలు, పీఎండీఎస్ కిట్‌లు, కిచెన్ గార్డెన్ కిట్స్ సెంటర్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామ సంఘం సమావేశాలలో ప్రకృతి వ్యవసాయంపై విస్తృతంగా చర్చ జరపాలని ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో కిచెన్ గార్డెన్ వేసుకొని పురుగు మందులు అవసరం లేని ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. బయో రిసోర్స్ సెంటర్ యాజమాని పూల విజయ ఆనంద్ కుమార్, చీరాల డివిజన్ మాస్టర్ ట్రైనర్ భారతి, సీసీ శ్రీలక్ష్మి, వీఓఏలు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

మేదరమెట్ల: డ్రోన్ టెక్నాలజీ ద్వారా తక్కువ మందుతో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారీ చేసుకోవచ్చని కొరిశపాడు మండల వ్యవసాయాధికారి ఎస్.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. కొరిశపాడు మండలంలోని రావినూతలలో రైతులకు డ్రోన్ వినియోగంపై ఆత్మ.. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ డ్రోన్ ద్వారా మందులు పిచికారీ చేసుకోవడం వలన రైతుకు ఖర్చు తగ్గుతుందన్నారు. ఆత్మ అధికారి రామిరెడ్డి మాట్లాడుతూ నానో యూరియా నానో డీఏపీ వాడేటప్పుడు ఇతర పురుగుమందులు కలిపి వినియోగించకూడదన్నారు. 12 లీటర్ల ద్రావణం డ్రోన్ ద్వారా కేవలం ఐదారు నిమిషాల్లో ఎకరం పొలంలో పిచికారీ చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వీహెచ్ఏలు, రైతులు పాల్గొన్నారు.

బూదవాడ బస్ పంగులూరు మీదుగా వెళ్లాలి

జె.పంగులూరు: అద్దంకి నుంచి బూదవాడ మీదుగా ఇంకొల్లు వెళ్లే ఆర్టీసీ బస్సును పంగులూరు బస్టాండ్ సెంటర్ మీదుగా నడపాలని పంగులూరు గ్రామానికి చెందిన పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. మండల పరిధిలోని బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు వీలుగా ఇటీవల కాలంలో అద్దంకి నుంచి ఆర్టీసీ బస్సు బూదవాడ మీదగా ఇంకొల్లు వైపు మళ్లించారు. బస్సు ప్రతి రోజూ ఉదయం 8.30 గంటలకు పంగులూరు వస్తుంది. అయితే బస్సు పంగులూరు సెంటర్‌లోకి వెళ్ళకుండా చిన్నమల్లవరం రోడ్డు వైపు వెళుతుందని తెలిపారు. పంగులూరు నుంచి ఇంకొల్లు వెళ్లే ప్రయాణికులు ఆసమయంలో బస్సు కోసం సెంటర్‌లో ఎదురు చూస్తున్నారని తెలిపారు. బస్ సెంటర్‌లోకి రాకపోవడంతో ప్రయాణికులు బస్సు ఎక్కలేకపోతున్నారని ఆవేదన చెందుతున్నారు.

విభజన జరిగి 11 ఏళ్లు అయినా అభివృద్ధి లేదు

చినగంజాం: రాష్ట్ర ప్రచార కార్యక్రమంపై అవగాహన, నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో 100 మంది తెలుగు మహనీయుల విగ్రహాలతో ట్యాంక్ బండ్‌లా వలే నిర్మాణం చేయాలని ఊరూర జన విజ్ఞానం రాష్ట్ర అధ్యక్షుడు కోట వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. నవ్యాంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు విజ్ఞప్తులపై స్థానిక ప్రజా చైతన్య కళావేదిక సభ్యులతో కడవకుదురులో గురువారం నవ్యాంధ్ర సాంస్కృతిక కళా యాత్ర నిర్వహించారు.

ఈ సందర్భంగా కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్ల పూర్తయినా రాష్ట్రంలో సరైన అభివృద్ధి జరగలేదన్నారు. 2025లో రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం, రాష్ట్ర పునఃనిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్న వేళ నవ్యాంధ్ర చైతన్య వేదిక ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక జనవిజ్ఞాన కమిటీ ఆధ్వర్యంలో చైతన్య కళాయాత్ర వివరాలతో ప్రజల్లో విస్తృత ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు విజ్ఞప్తులపై వివరించారు.ఆరిగ వెంకట్రావు, కాళిదాస్, పల్లపోలు నాగమనోహర లోహియా, సుంకర కోటేశ్వరరావు, వారు మునలారెడ్డి, దైవాల తిరుపతిరెడ్డి, ఎం గోపాల్, ఏడుకొండలు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దీన్‌దయాళ్ జయంతి



మేదరమెట్లలో దీన్‌దయాళ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కిసాన్ కార్యవర్గ సభ్యులు

మేదరమెట్ల: పండిట్ దీన్‌దయాళ్ జయంతి వేడుకలను కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామంలో రాష్ట్ర కిసాన్ కార్యవర్గం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. సేవా పక్షోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సీనియర్ నాయకుడు సాతులూరి భావన్నారాయణ తెలిపారు. మండల జనరల్ సెక్రెటరీ మల్లికార్జునరావు, దమయంతి, వెంకట్, హరికోటేశ్వరరావు, కళావతి, రాణి తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ కల్తీ చేస్తే కఠిన చర్యలు

మార్కాపురం టౌన్: పెట్రోల్, డీజిల్ కల్తీ చేసి అధికధరలకు విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని సబ్‌కలెక్టర్ త్రివినాగ్ హెచ్చరించారు. గురువారం ఆయన తహశీల్దార్ చిరంజీవితో కలిసి పట్టణంలోని పలు పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. పెట్రోల్ క్వాలిటీని పరిశీలించారు. వినియోగదారులకు అందిస్తున్న ధరలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన పెట్రోల్ అందించాలని నిర్వాహకులకు సూచించారు.

సమన్వయకర్తను కలిసిన రాష్ట్ర కమిటీ నాయకులు



సమన్వయకర్తతో కోటిరెడ్డి, కోయి అంకారావు

అద్దంకి: నియోజకవర్గ నూతన సమన్వయకర్తగా నియమితులైన డాక్టర్ చింలపూడి అశోక్ కుమార్‌ను రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రటరీ పులికం కోటిరెడ్డి, పబ్లిషింగ్ వింగ్ సాయింట్ సెక్రటరీ కోయి అంకారావు గురువారం పిడుగురాళ్లలో కలిసి అభినందనలు తెలియజేశారు. అలాగే నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షఫ్తక్ మట్లపూడి బాజీవలి, ఐదు మండలాల మైనారిటీ సెల్ అధ్యక్షుడు, అద్దంకితోపాటు ఇతర మండలాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో సమన్వయకర్తను కలిశారు.

దేవస్థాన ట్రస్ట్ సభ్యురాలికి అభినందనలు



వెంకటరమణను అభినందిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘు సభ్యులు

అద్దంకి రూరల్: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యురాలిగా అద్దంకికి చెందిన ఏల్చూరి వెంకటరమణ ఎన్నికయ్యారు. ఈనేపథ్యంలో గురువారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వెంకటరణ దంపతులను అభినందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆళ్లగడ్డ వీర సుందరాచారి, పొన్నపల్లి బ్రహ్మానందం, కొండముది రమేష్, ఏలూరి వీరబ్రహ్మాచారి, హరిబాబు పాల్గొన్నారు.

వైభవోపేతంగా శ్రీవారి కల్యాణం



చినగంజాం భావన్నారాయణ స్వామి దేవాలయంలో కల్యాణం నిర్వహిస్తున్న నిర్వాహకులు

చినగంజాం: స్థానిక భావన్నారాయణ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో శ్రీవారిని ఉదయం విశేషంగా గజవాహనంపై అలంకరించి గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి సంప్రదాయ రీతిలో వేద పండితులు పరాశరం రామాచార్యులు, ఆలయ అర్చకులు మోహన లక్ష్మీ నరసింహాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు వలివేటి శివనారాయణ, వెంకట రామానుజం, ఆలయ సేవాదళ సభ్యులు జి. పిచ్చయ్య పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ.. ఇద్దరికి గాయాలు



రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన వ్యక్తి

బల్లికురవ: గుర్తు తెలియని వాహనం ఢీకొని స్కూటీ పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులకు గాయలైన సంఘటన గురువారం అద్దంకి పట్టణంలో చోటు చేసుకుంది. అద్దంకికి చెందిన సురేంద్రనాథ్, నాగరాజులు స్కూటీపై బాపట్ల వెళుతున్నారు. ఈ క్రమంలో అద్దంకి పట్టణంలోని నామ్ రహదారి పై ఉన్న రాజీవ్ నగర్ కాలనీ సమీపంలోకి రాగానే వెనుకవస్తున్న గుర్తు తెలియని వాహనం స్కూటిని ఢీకొట్టింది. స్థానికులు 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

సైబర్ నేరాలపై
జాగ్రత్తగా ఉండాలి

చీరాల అర్బన్: సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అన్నారు. గురువారం సాయంత్రం ఈపురుపాలెం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లాలోని పోలీస్‌స్టేషన్లను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది.. ఫిర్యాదు దారులతో ఫ్రెండ్లీగా మెలగాలన్నారు. అలానే సైబర్ క్రైం నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. మీ పేరుపై కేసులు నమోదయ్యాయంటూ.. ఫోన్‌కు మెసేజ్‌లు, ఫొటోలు పంపించి బెదిరిస్తే భయపడకుండా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. అలానే బ్యాంకు అకౌంట్ వివరాలు, పిన్ నంబర్లు, ఓటీపీలను ఇతరులకు చెప్పవద్దన్నారు. సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రత్యేకంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. పోలీస్‌స్టేషన్ల పరిధిలో నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు ఇచ్చామన్నారు. ట్రాఫిక్ సమస్యలను కూడా పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని ఉపేక్షించమని హెచ్చరించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ జి.నారాయణ, చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు, ఈపూరుపాలెం ఎస్సై చంద్రశేఖర్ తదితరులున్నారు.